గీత పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడిగా పాండుగౌడ్



అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందుకుంటున్న పాండుగౌడ్

మల్లాపూర్: అశోక్‌నగర్ గీత పారిశ్రామిక సహకారం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బింగి పాండుగౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి పోలగోని సంజీవగౌడ్, డైరెక్టర్లుగా భీమగోని క్రిష్టయ్య, భీమగోని భిక్షపతి ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్, మేడ్చల్ జిల్లా సీనియర్ కో ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రశేఖర్, పి.రాజవర్ధన్ ప్రకటించారు. నూతన కమిటీ ఐదేళ్లు కొనసాగుతుంది. ఈ సందర్భంగా బింగి పాండుగౌడ్ మాట్లాడుతూ గీతా పారిశ్రామిక సంఘం సభ్యుల సంక్షేమానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



అభివృద్ధి పనులపై ఆరా తీస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం డివిజన్ అభివృద్ధి పనులపై బుధవారం ఇంజనీరింగ్ అధికారులతో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సమీక్షించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జిని త్వరగా ప్రారంభించాలన్నారు. శాంతి గార్డెన్స్‌కు వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణ పనుల కోసం శంకుస్థాపనకు సిద్ధం చేయాలని కోరారు. వార్డు కార్యాలయం నుంచి ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్, ఎర్రకుంట వరకు మంజూరైన సీసీ రోడ్డు పనులు, హనుమాన్ నగర్‌లో సామాజిక భవనం, అంబేడ్కర్ యువజన భవనం ప్రారంభించేందుకు సమాయత్తం చేయాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్ష సమావేశంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ బాలాజీ ఆలయంలో పూజలు



అల్వాల్: అల్వాల్‌లోని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి పళ్లు, పుష్పాలతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి వీరేశం, ఆచార్యులు సారథి, పూజారులు వంశీ, శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా హష్ ఆయిల్ స్వాధీనం



మల్కాజిగిరి: భారీగా నిల్వ ఉంచిన హష్ ఆయిల్‌ను మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. హస్మత్‌నగర్‌కు చెందిన విశాల్(26), రవితేజ(18) ఇద్దరూ ప్రైవేట్ ఉద్యోగులు. వ్యసనాలకు బానిస కావడంతో సులువుగా డబ్బులు సంపాదించడానికి హష్ ఆయిల్‌ను కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో కానాజిగూడ, ఇన్సూరెన్స్ కాలనీలో ప్లాస్టిక్ బాటిల్స్‌లో నిల్వ ఉంచిన రూ.5 లక్షల విలువ చేసే హష్ ఆయిల్, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. విచారణలో విశాఖపట్నం నుంచి కొనుగోలు చేశారని చెప్పారని, వీరితో పాటు ఉన్న మరో వ్యక్తి యాదగిరి పరారీలో ఉన్నారని తెలిపారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

ఘట్‌కేసర్: విద్యుత్ సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో విద్యుత్ ఏడీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ సతీశ్‌కుమార్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలు, ఇళ్లపై ఉన్న విద్యుత్ కేబుళ్లను సరిచేయాలని, ఇనుప విద్యుత్ స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ నర్సింగ్ రావు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కీసర: నాగారం మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు రెడ్డికాలనీలో సుమారు రూ.3 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన స్థానిక కౌన్సిలర్ అన్నంరాజు లావణ్యశ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సాయి గీతాశ్రమంలో పూజలు

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సాయి గీతాశ్రమంలో బుధవారం మహాగణపతి హోమం నిర్వహించారు. ఆశ్రమ ఉత్తరాధికారి కీర్తిమా ఆధ్వర్యంలో వేద పండితులు హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హోమంలో పాల్గొన్నారు. గురువారం సాయి సహిత సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

పుట్టినరోజు శుభాకాంక్షలు

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేటర్ మేక లలితాయాదవ్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం ఎమ్మెల్సీ కవితను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అదేవిధంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

కలెక్టర్‌కు ఆటో యూనియన్ నాయకుల వినతి

మేడ్చల్: ఆటో డ్రైవర్లకు నెలకు నిరుద్యోగ భృతి కింద ప్రభుత్వం రూ.15 వేలు ఇవ్వాలని కోరుతూ బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్లకు ఉపాధి లేకుండా పోయిందని, వారిని ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మారయ్య, విజయారావు, గోపాల్ తదితరులు ఉన్నారు.

అధికారులు నిజాయితీగా పనిచేయాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిత్రంలో కార్పొరేటర్లు, అధికారులు

ఉప్పల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆరు గ్యారంటీలను విజయవంతం చేయాలని, అందుకు అధికారులు, కార్పొరేటర్లు క్షేత్రస్థాయిలో పని చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ఏర్పాట్లు తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సలహాలు, సూచనలు ఇచ్చారు. పార్టీలు వేరైనా ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వ హామీల అమలు విధానాన్ని అందరూ తప్పక పాటించాలని, విధుల్లో ఎవరూ అలసత్వం వహించవద్దని కోరారు. కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, బన్నాల గీత ప్రవీణ్, కక్కిరేని చేతన, రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్, ఈఈలు నాగేందర్, లోకిలాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

ఉప్పల్ సర్కిల్ పరిధిలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సర్కిల్ పరిధిలోని డివిజన్‌కు నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విడతలవారీగా ఆయా ప్రాంతాల ప్రజలు మాత్రమే కేటాయించిన తేదీల్లో వచ్చి దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు అందజేయనున్నారు.

◆ చిలుకాగర్ డివిజన్‌లో..
చిలుకానగర్ డివిజన్‌లోని న్యూవార్డు కార్యాలయం, బోడ్డురాయి వద్ద గల మహిళాభవన్, బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్, కళ్యాణపురి కమ్యూనిటీ హాల్‌లో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

◆ హబ్సిగూడ డివిజన్‌లో..
గణేష్‌నగర్ కమ్యూనిటీ హాల్, స్నేహనగర్ కమ్యూనిటీ హాల్, రవీంద్రనగర్ కమ్యూనిటీ హాల్, న్యూవార్డు కార్యాలయం, హబ్సిగూడ కేంద్రంలో అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

◆ రామంతాపూర్‌లో..
న్యూవార్డు కార్యాలయం రామంతాపూర్, ఓల్డ్ వార్డు కార్యాలయం రామంతాపూర్, గాంధీనగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్.

◆ ఉప్పల్ డివిజన్‌లో..
న్యూవార్డు కార్యాలయం సరస్వతినగర్, ఉప్పల్ పెద్ద మజీద్ వద్ద గల వార్డు కార్యాలయం, సత్యానగర్ కమ్యూనిటీ హాల్, సాత్ స్వరూప్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు.

మౌలిక వసతులు కల్పిస్తాం



భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని నగర మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. నగర పరిధిలోని 1వ డివిజన్‌లో బుధవారం ఆయన పర్యటించి అయోధ్య కాలనీలో కొనసాగుతున్న సీసీరోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామని, దశలవారీగా పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మేయర్ వెంట ఏఈ భిక్షపతి, కాలనీవాసులు రమణారెడ్డి, కై సర్, అనిల్, హరి, వెంకటయ్య, శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అయ్యప్ప పూజలో ఎమ్మెల్యే



ఉప్పల్: ఉప్పల్ బాలాజీ ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సలహాదారులు గుమ్మం కొండ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు కాలనీ అధ్యక్షులు ఒన్‌కార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తా



పూజల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, కృష్ణానగర్ కాలనీలోని శ్రీగోద రంగనాథ స్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు వారికి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ధనుంజయ, బీఆర్‌ఎస్ నేతలు గుమ్మడి జంపాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల సుందరీకరణ వేగవంతంగా చేపట్టాలి



మౌలాలి: మల్కాజిగిరిలో బండ చెరువు, ఆర్కేపురం చెరువుల సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం బండ చెరువు, ఆర్కేపురం చెరువులను ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువుల సుదరీకరణతో పాటు గుర్రపు డెక్క, దోమల బెడద లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మల్కాజిగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి

కుషాయిగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, వెంకటేశ్వరనగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం శుభపరిణామం అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ అమలు చేయనున్న ఆరు గ్యారంటీలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి పార్టీ గెలుపునకు బాటలు వేయాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్, సీతారాంరెడ్డి, పోలేపాక అంజయ్య, శ్రీనివాస్, పోలగాని శ్రావణ్‌కుమార్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సురేష్, వెంకటేష్, ఉదయ్, సురేష్‌గౌడ్, అప్పారావు, శివ, నరేందర్, శ్రీకాంత్, వేణు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంటీనగర్ చెరువు సుందరీకరణ చేపడుతాం



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న హెచ్‌ఎంటీనగర్ కాలనీవాసులు

మల్లాపూర్: నాచారం హెచ్‌ఎంటీనగర్ చెరువు సుందరీకరణ పనులు త్వరలో చేపడతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హెచ్‌ఎంటీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుతో పాటు చెరువులో గుర్రపు డెక్క రాకుండా చూస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. త్వరలోనే ఎస్‌టీపీ ప్లాంట్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్‌ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, కాలనీ ప్రధాన కార్యదర్శి కోటేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు జనార్దన్ రావు, బాబురావు, సతీష్, యాదగిరిరెడ్డి, బుచ్చయ్య, పాండు రంగారావు, కిషన్ పాల్గొన్నారు.

అన్ని పార్లమెంట్ స్థానాల్లో బీజేపీని గెలిపించాలి



మాట్లాడుతున్న మురళీధర్‌రావు

మౌలాలి: మరోసారి మోదీ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. బీజేపీ జాతీయ నేత మురళీధర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎనిమిది పార్లమెంట్ స్థానాలు బీజేపీ గెలిస్తే రాష్ట్రంలో అధికారం తమదేనన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ ఉంటుందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్‌తో పాటు తెలంగాణలోని అన్ని స్థానాల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ విజయాలపై చర్చించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గున్నాల సునీత, మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు సాయిబాబా, శ్రీనివాస్ ముదిరాజ్, ఉడుత నవీన్, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేత నుంచి ప్రాణహాని

శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



బాధితుడు బాబు

శామీర్‌పేట్: మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అనుచరుడు మూడుచింతలపల్లి బీఆర్‌ఎస్ నేత నీరజ్‌గౌడ్‌తో తనకు ప్రాణహాని ఉందని మూడుచింతపల్లికి చెందిన ఓ బాధితుడు శామీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా కొత్త బాబు మీడియాతో మాట్లాడుతూ తాను కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతున్నానని, దీంతో మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ర్యాకల నీరజ్‌గౌడ్ తనను కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్‌ఎస్‌లో చేరాలని కొంతకాలంగా వేధిస్తున్నాడని తెలిపారు. ఈ నెల 17న తాను హోటల్ సరుకుల కోసం నగరానికి వెళ్లగా తాను లేని సమయంలో నీరజ్‌గౌడ్ తన హోటల్ సిబ్బందిని బెదిరించాడని, ఇటీవల తనపై అసభ్యపదజాలం, కులం పేరుతో దూషించాడని, మండలానికి చెందిన వాట్సాప్ గ్రూప్‌లో తనను కులం పేరుతో దూషిస్తూ మానసికంగా వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై తాను శామీర్‌పేట్ పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేశానని, సదరు వ్యక్తికి మల్లారెడ్డి అండదండలు ఉండటంతో పోలీసులు కేసు నమోదు చేయడం లేదని ఆరోపించారు. పోలీసులకు తనకు న్యాయం చేయాలని కోరాడు.

నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ



మల్కాజిగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



పీర్జాదిగూడలో మాట్లాడున్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

కాప్రా: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు గురువారం నుంచి కాప్రా సర్కిల్‌లో వార్డు కేంద్రాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు కాప్రా సర్కిల్‌లో మొత్తం ఆరు డివిజన్లలో మొత్తం 24 వార్డు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ వార్డు కేంద్రాలు డివిజన్‌కు ఒక్కో నోడల్ ఆఫీసర్‌ను నియమించారు. కాప్రా డివిజన్ నోడల్ ఆఫీసర్‌గా కాప్రా తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్, ఏఎస్‌రావునగర్ డివిజన్‌కు టౌన్‌ప్లానింగ్ ఏసీపీ గిరిరాజ్, చర్లపల్లి డివిజన్‌కు ఈఈ హరిలాల్, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీకి ఏఎంహెచ్‌ఓ వెంకటరమణ, మల్లాపూర్ డివిజన్‌కు డిప్యూటీ ఈఈ రూప, నాచారం డివిజన్‌కు డీపీఓ శ్రీనివాస్‌ను నోడల్ అధికారులుగా నియమించారు. నోడల్ అధికారి ఆధీనంలో వార్డు కంప్యూటర్ ఆపరేటర్ ఉండగా ఒక్కో వార్డుకు ఒక్కో బృందం హెడ్‌తో పాటు 8 మంది సభ్యులను నియమించారు.

దరఖాస్తులు స్వీకరించే కేంద్రాలు ఇవే..

కాప్రా డివిజన్‌లో కాప్రా వార్డు కార్యాలయం, గాంధీనగర్ కమ్యూనిటీ హాల్, వంపుగూడ కమ్యూనిటీ హాల్, శ్రీరాంనగర్ బస్తీ దవాఖానా, ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో జైజవాన్ కాలనీ రీడింగ్ రూం, భవానీనగర్ కమ్యూనిటీ మాల్, జీఆర్‌రెడ్డినగర్ కమ్యూనిటీ హాల్(పార్క్), కమలానగర్ కమ్యూనిటీ హాల్, చర్లపల్లి డివిజన్‌లో కుషాయిగూడలోని వార్డు కార్యాలయం, చర్లపల్లి ఈసీనగర సీనియర్ సిటిజన్ భవనం, వీఎన్‌రెడ్డి కమ్యూనిటీ హాల్, ఈసీనగర్ కమ్యూనిటీ మాల్, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లోని హెచ్‌బీకాలనీ మెయిన్‌రోడ్డులోని వార్డు కార్యాలయం, ఆనంద్‌నగర్ కమ్యూనిటీ మాల్(ఫేజ్–1 గ్రౌండ్), రాజీవ్‌నగర్ బస్తీ దవాఖానా, ఎన్టీఆర్‌నగర్ కమ్యూనిటీ హాల్, మల్లాపూర్ డివిజన్‌లో మల్లాపూర్ ఓల్డ్ విలేజ్ వార్డు కార్యాలయం, శక్తిసాయినగర్ పార్క్ కమ్యూనిటీ హాల్, నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్, వివేకానందనగర్‌లోని ఎస్వీనగర్ బస్తీ దవాఖానా, నాచారం డివిజన్‌లో భవానీనగర్ కమ్యూనిటీ హాల్, అన్నపూర్ణ కమ్యూనిటీ హాల్, రవీంద్రనగర్ రైతుబజార్, ఎల్‌బీఎస్ కమ్యూనిటీ హాల్‌లో వార్డు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో గురువారం నుంచి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ప్రదీప్ పలు సూచనలు చేశారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి..

◆ ప్రజాపాలన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధికారులకు సూచించారు. దరఖాస్తుల పరిశీలనకు నిర్దిష్ట సమయం లేకపోతే ప్రజలకు సమాధానం చెప్పుకోలేమని, ఆ దిశగా ప్రయత్నం చేయాలన్నారు. పూర్తిగా సమాచారం లేదని, ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడానికి ప్రయత్నిస్తానన్నారు. అధికారులు తప్పకుండా ప్రోటోకాల్ పాటించాలన్నారు. ప్రజాపాలన విజయవంతం కావడానికి పూర్తిగా సహకరిస్తామని, కార్పొరేటర్ల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

సెంటర్ల వివరాలు:

◆ నేరేడ్‌మెట్ డివిజన్
నేరేడ్‌మెట్ జెజెనగర్ కమ్యూనిటీ హాల్, మల్లన్న టెంపుల్ కమ్యూనిటీ హాల్ యాప్రాల్, అంతయ్య కాలనీ కమ్యూనిటీ హాల్.

◆ వినాయకనగర్ డివిజన్
వినాయకనగర్ కమ్యూనిటీ హాల్, దీన్‌దయాళ్ నగర్ కమ్యూనిటీ హాల్, రేణుక కమ్యూనిటీ హాల్, శ్రీసాయినగర్ కమ్యూనిటీహాల్.

◆ మౌలాలి డివిజన్
ప్రశాంత్‌నగర్ కమ్యూనిటీ హాల్(యునాని ఆస్పత్రి దగ్గర), భజన్ మందిర్ ఓల్డ్ సఫిల్‌గూడ, కమ్యూనిటీ హాల్ షఫినగర్, కమ్యూనిటీ హాల్ గాంధీనగర్.

◆ ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్
వెంకటేశ్వరనగర్ కమ్యూనిటీహాల్, బీజేఆర్‌నగర్ కమ్యూనిటీ హాల్, కస్తూర్బా నగర్ కమ్యూనిటీ హాల్, ఈస్ట్ ఆనంద్‌బాగ్ కమ్యూనిటీ హాల్.

◆ మల్కాజిగిరి డివిజన్
ఇందిరా మహిళా భవన్ మల్కాజిగిరి, ఆనంద్‌బాగ్ కమ్యూనిటీ హాల్, ఎల్‌బీనగర్ కమ్యూనిటీ హాల్, అంబేడ్కర్ భవన్ నేరెడ్‌మెట్.

◆ గౌతంనగర్ డివిజన్
మధుసూదన్‌నగర్ కమ్యూనిటీ హాల్, ఏకలవ్య నగర్ కమ్యూనిటీ హాల్, గోపాల్‌నగర్ కమ్యూనిటీ హాల్, జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్

◆ అభయహస్తం గ్యారంటీలకు శ్రీకారం
మేడిపల్లి: ప్రజాపాలన నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంపై బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఇస్లావత్ నమ్యా నాయక్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి డివిజన్‌లో 3 కౌంటర్ల చొప్పున ఏర్పాటు చేయగా, 1, 3 డివిజన్లలో అదనంగా మరో 6 కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో..
రామంతాపూర్ వివేక్‌నగర్‌లోని నూతన వార్డు కార్యాలయం, ఓల్డ్ రామంతాపూర్‌లోని గ్రామ పంచాయతీ వార్డు కార్యాలయం, గాంధీనగర్‌లోని జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్స్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు.

◆ ప్రజాపాలన ఏర్పాట్ల పరిశీలన..
కుషాయిగూడ: ఆరు గ్యారంటీల లబ్ధిదారుల ఎంపిక కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ఏర్పాట్లను బుధవారం కార్పొరేటర్ ప్రభుదాస్ పరిశీలించారు. హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయం ఆవరణలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

◆ మీర్‌పేట్ –హెచ్‌బీకాలనీ డివిజన్‌లో..
కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో నాలుగు ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేశారు. హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయం, ఫస్ట్‌ఫేజ్ గ్రౌండ్, రాజీవ్‌నగర్ కమ్యూనిటీహాల్, ఎన్‌టీఆర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేశారు.

◆ చర్లపల్లి డివిజన్‌లో..
చర్లపల్లి డివిజన్‌లో నాలుగు ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేశారు. కుషాయిగూడ వార్డు కార్యాలయం, ఈసీనగర్ సీనియర్ సిటిజన్ భవనం(చర్లపల్లి), వీఎన్‌రెడ్డినగర్ కమ్యూనిటీ హాల్, ఈసీనగర్ కమ్యూనిటీ హాల్(చర్లపల్లి)లో ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేశారు.